

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకే 'బంగారుకొండ'

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పౌష్టికాహార లోపంతో బలహీనంగా ఉన్న పిల్లల్ని దత్తత తీసుకుని బంగారు కొండ కార్యక్రమం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షణ అధికారులు బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్నారని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐదు బండ్ల మార్కెట్ సమీపంలో నివాసం ఉంటున్న రేలంగి ఇవాంశిక నివాసానికి వెళ్లి పాప పుట్టినరోజు వేడుకల్లో కలెక్టరు డాక్టర్ కె.మాధవీలత, జేసీ ఎన్.తేజ్ భరత్ లు పాల్గొన్నారు. కలెక్టర్ మాధవీలత పాపాతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇంఛార్జి పీడీ ఎస్.సుభాషిణి, పాప తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ఇవాంశిక పుట్టినరోజు వేడుకల్లో కలెక్టర్, జెసి

చదువుల మోత... బాల్యం ఎదురీత..

- విద్యార్థి సామర్థ్యానికి మించి బ్యాగ్ బరువు
- శారీరక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

బ్యాగుల బరువుతో చిన్నారులు విలవిలలాడుతున్నారు పాఠశాలలు ప్రారంభమైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పుస్తకాల బ్యాగుల మోతతో చిన్నారులు సతమతమవుతున్నారు. బ్యాగునిండా పుస్తకాలు పెట్టుకొని భుజాలకు వేసుకొని మోయలేక అల్లాడిపోతున్నారు. చదువు సంగతి దేవుడెరుగు కానీ విద్యార్థుల సామర్థ్యానికి మించిన బరువు కలిగిన బ్యాగులను మోయలేక వారి నడుములు ఒంగిపోతున్నాయి. ఇంటి నుంచి బయలుదేరి బస్సులు ఆగే స్టేజ్ వద్దకు పుస్తకాల బ్యాగు భుజాలకు వేసుకొని ఒక చేతితో లంచ్‌బాక్స్‌ను పట్టుకొని రెండు, మూడు అంతస్తులలో ఉన్న తరగతి గదుల్లోకి వెళ్లాలంటే విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పుస్తకాల భారంతో విద్యార్థుల శారీరక ఎదుగుదలలో ప్రమాదం పొంచి ఉందనే విషయం తెలిసినప్పటికీ ప్రభుత్వాలకు మాత్రం పట్టించుకోవడం లేదు. పుస్తకాల బరువు విద్యార్థి శరీర బరువులో 10 శాతానికి మించి ఉండకూడదని చిల్డ్రన్స్ స్కూల్ బ్యాగ్ యాక్ట్-2006 చెబుతున్నప్పటికీ రెట్టింపు బరువుతో విద్యార్థుల నడుము ఒంగిపోతుంది. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు అసలు పుస్తకాలే మోయవద్దని చట్టం చెబుతున్నప్పటికీ పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు.

బరువే భారంగా చదువు

జిల్లా వ్యాప్తంగా సుమారు 124 ప్రైవేట్ పాఠశాలలుండగా వాటిల్లో సుమారు 60 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కనీస వసతులు లేని పాఠశాలల ఉండటంతో పాటు రెండు, మూడు అంతస్తుల భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలు సైతం ఉన్నాయి. అసలే బ్యాగుల బరువు..పైగా రెండు, మూడు అంతస్తుల్లో ఉన్న తరగతి గదుల్లోకి వెళ్లాలంటే చతికిలబడుతున్నారు. పాఠశాల విద్యాశాఖ గతంలో నిర్వహించిన సర్వేలో విద్యార్థుల వద్ద ఉన్న పాఠ్యపుస్తకాలను కిలోల్లో లెక్కిస్తే ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థుల పాఠ్యపుస్తకాలతో పాటు


స్కూల్ బ్యాగ్‌తో పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు

వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్‌ను కలుపుకొని బ్యాగులో ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు ఆయా తరగతులను బట్టి పుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ కలుపుకొని 16 నుంచి 38 కిలోల వరకు ఉంటాయని అంచనా వేశారు. విద్యార్థి బ్యాగు బరువు అధికంగా ఉంటే శరీర ఎదుగుదల పై ప్రభావం ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా ఎముకలు, కండరాల పెరుగుదలపై ప్రభావం పడుతుంది.

అందని ద్రాక్షలా శారీరక వ్యాయామం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏ విధంగా వ్యాయామం, క్రీడలు నిర్వహిస్తున్నారో అదే విధంగా ప్రైవేట్ పాఠశాలల్లో కూడా వ్యాయామం, క్రీడలు నిర్వహించాలి. అయితే ఈ నిబంధన అందరి ద్రాక్షలా మారింది. అత్యధిక పాఠశాలలకు కనీస ఆట స్థలాలు లేవు. గ్రేడ్, ర్యాంకులంటూ చదువులకే పరిమితం చేస్తూ వ్యాయామానికి దూరం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో విద్యార్థులు చిన్ననాటి నుంచే మానసిక ఒత్తిడికి గురికావడంతో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మరోవైపు స్కూలు వాహనాలలో విద్యార్థులను పాఠశాలలకు తీసుకువచ్చేందుకు సీటింగ్ కెపాసిటీకి మించి తీసుకువస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడనే విమర్శలు వస్తున్నాయి. జిల్లా కేంద్రమైనందున చుట్టు పక్కల మండలాల నుంచి విద్యార్థులను పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలకు బస్సులు, వాహనాల ద్వారా తీసుకువస్తున్నారు. కానీ సామర్థ్యానికి మించి విద్యార్థులను బస్సుల్లో తరలిస్తుండటంతో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అమలుకు నోచుకుని ప్రభుత్వ నిబంధనలు

నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు స్కూల్‌బ్యాగ్ మోయకూడదు. ఇతర తరగతుల వారు విద్యార్థి శరీర బరవుకంటే స్కూల్ బ్యాగు బరువు 10 శాతం మించి ఉండకూడదు. స్కూల్ బ్యాగు బరువు రోజువారీగా తెచ్చుకోవాల్సిన పుస్తకాలపై శాస్త్రీయ అంచనాతో పాఠశాలలు తల్లిదండ్రులకు మార్గదర్శకాలు ఇవ్వాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పుస్తకాలను పాఠశాలలోనే ఉంచుకునేందుకు లాకర్లను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి ప్రైవేట్ పాఠశాలల్లో యజమాన్యాలే విద్యార్థుల పుస్తకాలను పాఠశాలలో ఉంచుకునేందుకు (పాఠశాలలో అవసరమైనవి ఇంటికి తీసుకువెళ్లకుండా ఉండేం దుకు ప్రతి విద్యార్థికి లాకర్లు, డెస్కులను ఏర్పాటు చేయాలి. వీటిని ఏర్పాటు చేయకపోయినా, ఈ నిబంధనలను పాటించకపోయినా పాఠశాలలపై చట్ట పరమైన చర్యలు చేపట్టాలి. రూ.3లక్షల వరకు జరిమానా విధించవచ్చును. అయినప్పటికీ నిబంధనలు పాటించకపోతే పాఠశాల గుర్తింపును రద్దుచేయవచ్చు. ఉన్నతాధికారులు దృష్టి సారించి బాల్యం బరువులతో బంధీ కాకుండా పర్యవేక్షించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

హామీలు నెరవేర్చాలని అంగన్‌వాడీల డిమాండ్

- 10,11వ తేదీల్లో అంగన్‌వాడీల 36గంటల మహాధర్నా
- 36గంటల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

అంగన్‌వాడీలకు సిఎం జగన్ ఇచ్చిన హామీలు అమలుచేయాలని, జులై 10,11వ తేదీల్లో అంగన్‌వాడీల 36గంటలకు మహాధర్నా రాజమహేంద్రవరం సబ్ కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్నామని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.మాణిక్యంబ, వై.బేబీరాణి అన్నారు. అంగన్‌వాడీల 36గంటల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం స్థానిక శ్యామల సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్యంబ, బేబీరాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ వ్యవస్థ నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నాయన్నారు. అందులో భాగంగానే నూతనవిద్యా విధానం పేరుతో అంగన్‌వాడీ పాఠశాలలో విలీనం చేస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌కి బడ్జెట్లో నిధులు కేటాయింపు తగ్గించి వర్కర్లకు, ఆయాలకు ఇవ్వాల్సిన సౌకర్యాలు పెంచకుండా తగ్గిస్తున్నారని విమర్శించారు. మరో పక్క లబ్ధిదారులకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం నాణ్యత మరియు క్వాలిటీ పెంచాలనిడిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇస్తానన్న సిఎం జగన్ ఇచ్చిన హామీని అమలుచేయాలన్నారు. చిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కిన


పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న అంగన్‌వాడీవర్కర్లు, హెల్పర్ల యూనియన్ నాయకులు

పాలకులు వారి సమస్యల పరిష్కారం చేయలేదని అన్నారు. సమస్యలు పరిష్కరించమని అడిగితే నిర్బంధాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. వేతనాలు తక్కువైనా పని ఒత్తిడి మాత్రం తీవ్రంగా ఉందని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్ ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ నివ్వాలని, అధికార రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. ఎస్. మూర్తి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నపూర్ణ, నాయకులు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్స్ అన్నపూర్ణ, బి.రాజానగరం ప్రాజెక్ట్ అధ్యక్షులు సుజాత, మరియు జిల్లాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలను ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్

- ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఎస్‌ఎఫ్‌ఐ నిరసన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులు ధర్నా చేసి గురువారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు


నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

వి.రాంబాబు, ఎస్.రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను అందించాలన్నారు. అయితే ఈ సంవత్సరం విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం ఇవ్వటం లేదని విద్యార్థులే బయట కొనుగోలు చేసుకోవాలని తెలియజేశారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాల్సిన విషయం అని రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వలేని ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఏ రకంగా కృషి చేస్తుందని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం వారి నిర్ణయాన్ని మార్చుకోవాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు అందరితో ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు జోసెఫ్, మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు కనకారావు, భవాని తదితరులు పాల్గొన్నారు.


సిఐ తిలక్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

'నర్సరీ' ఎన్నికలకు సహకరించాలని వినతి

ప్రజాశక్తి-కడియం


కడియం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 16న జరుగనున్న నేపథ్యంలో నిర్వహణకు సహకరించాలని కమిటీ సభ్యులు మండల అధికారులకు విన్నవించారు. గురువారం కడియం సిఐ పివిజి.తిలక్, తహశీల్దార్ ఎం.సుజాత, ఎంపిడిఒ కె.రత్నకుమారి, ఎంఇఒ-2 ఏడిద నాగేశ్వరరావు లను కలిసి నర్సరీ అసోసియేషన్ కు జరుగుతున్న ఎన్నికలు సజావుగా సాగేందుకు తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎన్నికల కమిటీ ప్రతినిధులు బొరుసు సుబ్బారాయుడు, పాఠంశెట్టి చిన్న మహాలక్ష్మి నాయుడు, మార్గాని సత్యనారాయణ, తిరుమలశెట్టి భాస్కరరావు, ఆకుల గోపాల కృష్ణ తదితరులు వినతిపత్రాలు అందజేశారు .

దుళ్ల సర్పంచ్‌కు పరామర్శ

ప్రజాశక్తి-కడియం

ఇటీవల మాతృవియోగంతో బాధపడుతున్న దుళ్ల గ్రామ సర్పంచ్ కొండపల్లి పట్టియ్య కుటుంబాన్ని గురువారం డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు పరామర్శించారు. ముందుగా కొండపల్లి వీరాయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టియ్య కుటుంబానికి ఆకుల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వైసిపి నాయకులు ఉన్నారు.

కార్టూ'నిజం'



8న పాతపెన్షన్ కోసం' ప్రతిఘటన'

ప్రజాశక్తి-తాళ్లపూడి

జిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలంటూ ఉద్యోగ ఉపాధ్యాయులు ఈనెల 8న ప్రతిఘటన పేరుతో చలో ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రతినిధి జోడాల వెంకటేశ్వరరావు కోరారు. చలో ఏలూరు ప్రతిఘటనకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం తాళ్లపూడి తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల బాధ్యులు లక్ష్మీపతి మాట్లాడుతూ ప్రాణాలైనా అర్పిస్తాం పాత పెన్షన్ విధానం సాధిస్తాం అని అంటూ సిఎంకు విజ్ఞప్తి చేస్తున్నాం మీ మాట మరువ వద్దు



చలోఏలూరు పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉద్యోగులను విడవవద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘ ఉపాధ్యాయులు శంకర్, రాజు, మునేశ్వరరావు, సతీష్, రమణ, లక్ష్మీపతి, విజయ్ కుమార్, కిషోర్, దీపక్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

'నన్నయ'లో ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు

ప్రజాశక్తి-రాజానగరం

గత కొన్ని రోజులుగా కడియం, ఉండ్రాజవరం, చాగల్లు మండలంలో ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ నన్నయ యూనివర్సిటీలో ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్(ఐ ఎఫ్ పి) ద్వారా స్మార్ట్ బ్లాక్ బోర్డ్, స్మార్ట్ టీవీ తదితర శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. దీనిలో ఒక్కొక్క ఉపాధ్యాయునికి రెండు రోజులు చొప్పున శిక్షణ ఇచ్చామని ఎంఇఒ వి.లజపతిరాయ్ తెలిపారు. చివరి రోజు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. అబ్రహం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఐఎఫ్‌పి ద్వారా ప్రతి ఉపాధ్యాయుడు స్మార్ట్ టీవీలను ఉపయోగించి విద్యార్థులకు బోధించాలని చెప్పారు. రాబోయే కాలంలో కంప్యూటర్‌దే ప్రధాన భూమిక కాబట్టి ప్రతి ఉపాధ్యాయుడు ఐఎఫ్‌పి అవగాహన ఉండాలన్నారు. సమగ్ర శిక్ష ఎఎంఒ



రిసోర్స్ పర్సన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మాట్లాడుతూ ఈ పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తే బోధన విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఎం.రామకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.విజయ దుర్గ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. కిషోర్ లను డిఇఒ ఘనంగా సత్కరించారు. దీనిలో ఐటీ సెల్ డైరెక్టర్ సత్తిబాబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు

పలుచోట్ల రాబిస్ నివారణకు టీకాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గురువారం కుక్కలకు రాబిస్ వ్యాధి నివారణ టీకాలను పశువైద్యసిబ్బంది వేశారు. వివరాలు ఇవి..

గోపాలపురం జంతువుల నుంచి మనుషులకు వ్యాధులు వ్యాప్తి చెందకుండా తప్పనిసరిగా వ్యాక్సిన్లు వేయించాలని వెటర్నరీ సహాయ సంచాలకులు డి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ సర్జన్ ధరణి బాబు అన్నారు.గురువారం వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా గోపాలపురంలోని ఏరియా పశు వైద్యశాలలో 50 కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేశారు. కుక్కలకు వ్యాక్సిన్లు కావలసినవారు ఆయా గ్రామాల్లోని వెటర్నరీ సహాయకులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ జి.సోమేశ్వరరావు, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ బి.రాతాలు, పశుసంవర్ధక సహాయకులు లోకేష్, సాయిబాబు పాల్గొన్నారు. **చాగల్లు** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పశు వైద్యశాల, చాగల్లు వారి ఆధ్వర్యంలో కుక్కలకు ఉచితంగా రాబిస్ వ్యాధి నివారణ టీకాల వేసే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి మట్టే వీరాస్వామి, చాగల్లు గ్రామసర్పంచ్.ఉన్నమట్ల.మనశ్శాంతి హాజరై ఉచిత రాబిస్ టీకాల శిబిరం ప్రారంభించారు. ఈ


నడిపల్లి వెటర్నరీ ఆస్పత్రిలో కుక్కకు టీకా వేస్తున్న దృశ్యం

సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల జంతు సంక్రమణ వ్యాధుల నివారణపై ,రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సుమారుగా 62 కుక్కలకు రాబీస్ వ్యాధి టీకాలు వేసినట్లు డాక్టర్. యు.ముఖేష్, డాక్టర్ సుజిత, పశువైద్య సహాయకులు గౌతమ్, పాల్గొన్నారు. **పెరవలి** ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద పెంచుకునే పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ వేయించి వాటికి రాబిస్ సోకకుండా చూసు కోవాలని మండలం పశువైద్యాధికారి డాక్టర్ వి.చరణ్ ఫణీంద్ర అన్నారు. జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గురువారం కానూరు వెటర్నరీ హాస్పిటల్ నడుపల్లి నందు కానూరు, నడిపల్లి, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు గ్రామాలకు చెందిన 50 పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాధి రాకుండా వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమ ంలో లైఫ్ స్టాక్ ఆఫీసర్ బిహెచ్.రమేష్, వెటర్నరీ అసిస్టెంట్ ఎం.సంజయ్, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా కాలనీలో డ్రైన్ పరిశీలన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం ఇందిరా కాలనీ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న చందన నాగేశ్వర్‌కు స్థానికులు మరియు నాయకులు ఇందిరా కాలనీ వద్ద గల డ్రైనేజీ వ్యవస్థ గురించి వివరించారు. ఆయన ఇందిరా కాలనీ వద్ద గల రోడ్లు మరియు డ్రైనేజీలను పరిశీలించారు. ఆయన పర్యటన అనంతరం వెంటనే డ్రైనేజీలో పూడికలను తీసివేయాలని మరమ్మతులకు కావలసిన ప్రతిపాదనలను పంపించాలని చందన నాగేశ్వర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో చందన నాగేశ్వర్ తో పాటుగా పంచాయతీ ఇఒ సూరిబాబు మరియు వైసిపి కుటుంబ సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు.


జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద విద్యార్థుల నివాళి

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సంధ్భంగా జిల్లాలో గురువారం ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వివరాలు ఇవి..

తాళపూడి రాగోలపల్లి ఎంపిపి పాఠశాల పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మాజీ ఉపప్రధాని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మలకపల్లి గ్రామంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్ఆర్‌పిఎస్ తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ గెద్దం వినోద్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. **పెరవలి** బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పెరవలి సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమం లో గంగోలు మణి బాబు, దిద్దే సురేష్, ఉల్లంపర్రు ధనరాజు తదితరులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న కమిషనర్ కె.దినేష్‌కుమార్

'స్వచ్ఛ సర్వేక్షన్‌లో అత్యుత్తమ ర్యాంక్ సాధించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్వచ్ఛ సర్వేక్షణలో అత్యుత్తమ రాంక్ సాధించాలని ఇందులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని అధికారులను రాజమహేంద్రవరం కమిషనర్ కె.దినేష్ కుమార్ ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 అత్యుతమ ర్యాంక్ పొందేదుకు శానిటేషన్ పరంగా గత సంవత్సరం కాలంగా నగరపాలక సంస్థ చేపట్టిన పనులను గురువారం ఆయన సమీక్షించారు. స్వచ్ఛ భారత్ మిషన్ మార్గదర్శకాలు అమలు కోసం 'మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ అఫైర్స్ మరియు హౌసింగ్ వారు స్వచ్ఛ సర్వేక్షన్ వంటి ఛాలెంజ్‌ను వివిధ నగరాలకు ప్రతి సంవత్సరం – "నిర్వహిస్తున్న పోటీలో నగరపాలక సంస్థ అత్యున్నత స్థానంలో నిలబెట్టాలని అన్నారు. ప్రతి వార్డు శానిటరీ సిబ్బంది తమ విధులలో అలసత్వం చూపకుండా పని చేయాలన్నారు. ప్రతి ఏరియాకు ఆ ప్రదేశం పేరుతో బోర్డులు పెట్టాలని, డ్రైనేజీ జంక్షన్ పాయింట్ల వద్ద ఫిల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంహెచ్ఒ డాక్టర్ ఎ.వినూత్న, ఇఇ అలీ, మరియు తదితర శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'


ప్రజాశక్తి- యంత్రాంగం

జిల్లా జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పాల్గొన్ని లబ్ధిదారులకు ధృవప్రతాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు.

నిడదవోలు గురువారం పట్టణంలోని రామ్ నగర్ వార్డు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్‌ఎ శ్రీనివాస్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికే సిఎం జగన్ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ కెవి.పద్మావతి, కౌన్సిలర్లు కామిశెట్టి వీర వెంకటసత్యనారాయణ, కొత్తపల్లి సుప్రియ, ఆలమూరు భారతి తదితరులు పాల్గొన్నారు.**గోకవరం** మండలంలోని గంగంపాలెం వెదురుపాక గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచులు దొడ్డి లక్ష్మి దాసరి సింగారమ్మ ఆధ్వర్యంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొని మాట్లాడారు. 11 రకాలకు సేవలకు సంబంధించిన సర్టిఫికెట్లు లబ్ధిదారులకు అందజేశారు. **ఉండ్రాజవరం** జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు ఉండ్రాజవరంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం మండలంలోని ఉండ్రాజవరం, పాలంగి గ్రామాలలో నిర్వహిం చారు. పాలంగిలో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, జెడ్‌పిటిసి సభ్యురాలు నందిగం భాస్కర రామయ్య, సర్పంచులు మెండే వెంకటరావు, బొక్కా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పెద్దేవం గ్రామం సచివాలయం ఒకటి పరిధిలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని ఎంపిపి జొన్నకూటి పోసిరాజు పరిశీలించారు. ఆయన వెంట గృహ సారధులు జొన్నకూటి ప్రకాష్, తిగిరిపల్లి రాధికలు ఉన్నారు. **కడియం** మండలంలోని జేగురుపాడులో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ వైసీపీ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొని గ్రామ సర్పంచ్ స్టాలిన్‌తో కలిసి 11 రకాల ధ్రువపత్రాలు ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రత్నకుమారి, మండల ప్రత్యేక అధికారి రాధాకష్ణ, జెసిఎస్ కన్వీనర్ తాడాల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. **చాగల్లు** జగనన్న సురక్ష కార్యక్రమములో భాగముగా మండలంలో నెలటూరు మరియు దారవరం గ్రామ సచివాలయాలలో సురక్ష క్యాంపు నిర్వహించారు. కార్యక్రమములో నెలటూరు సచివాలయములో 392, దారవరం లో 663 సర్టిఫికెట్స్ గ్రామ సర్పంచుల్ను. ఎంపిటిసి సభ్యులు, మండల స్థాయి అధికారులు చేతుల మీదుగా లబ్దిదారులకి అందజేశారు. **సీతానగరం** ఎంపిడిఓ రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఇనుగంటివరిపేటలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిపి గుర్రాల జ్యోత్స్న హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అర్హత ఉన్నా, ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి సంక్షేమ పథకాలను అందించేందుకు


సర్టిఫికెట్ అందజేస్తున్న నిడదవోలు ఎంఎల్ఎశ్రీనివాస్ నాయుడు

జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిడిఒ రమేష్ మాట్లాడుతూ ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సర్పంచ్ సత్యం రాంపండు, వైస్ ఎంపిపి మదన్ బాబు, డాక్టర్ బాబు, మండల కో కన్వీనర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్ అందజేస్తున్న జగ్గంపేట ఎంఎల్‌ఎ చంటిబాబు

నేరాలు ఘోరాలు



గంజాయితో పట్టుబడ్డ నిందితులు

54 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి -గోకవరం

ఏడుగురు నిందితులను పోలీసులు గురువారం అరెస్టు చేసి వారి నుంచి 54 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన గోకవరంలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. పోలీసులకు అందిన సమాచారం మేరకు మండలంలోని కృష్ణునిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రామన్నపాలెంలో వీరిని పట్టుకున్నారు. మారేడుమిల్లి మండలం వేటుకూరుకు చెందిన అనిల్ కుమార్, వై.రామవరం మండలం బచ్చులూరుకు చెందిన కాకూరి చిన్నారెడ్డి, ఒక బాలుడు, రాజమహేంద్రవరం ఇన్నిసుపేటకు చెందిన కమ్మకట్ల అశోక్ కుమార్, కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన అన్నందేవర మోహన్ శివశంకర్, తుపాటి సాయిరామ్, మన్నే రామకృష్ణ బైకులపై గంజాయి తరలించడానికి ప్రయత్నిస్తుండగా గోకవరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 54 కేజీల గంజాయి, మూడు వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు పంపినట్టు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దారు డి.సుగుణ, ఎస్ఐ శివ నాగబాబు, విఆర్ఒ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



రూ.2.50 లక్షల మద్యం ధ్వంసం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం ఎస్ఇబి స్టేషన్ పరిధిలో 2023 మార్చి నుంచి 2023 మే వరకు పట్టుకున్న రూ.2 లక్షల 50 వేల విలువైన మద్యాన్ని ఎస్ఇబి సిబ్బంది గురువారం ధ్వంసం చేశారు. ఎఎస్‌పి ఖాదర్ బాషా, డిఎస్‌పి ప్రసాద్ సమక్షంలో వీటిని ధ్వంసం చేశారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-రామచంద్రపురం, పెద్దాపురం

రామచంద్రపురం మండలంలోని హసన్‌బాద్ గ్రామ సమీపంలో విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు 887 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గురువారం స్వాధీనం చేసుకున్నారు. బియ్యను సీజ్ చేసి 6-ఎ కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ రమేష్, తహశీల్దార్ విజయ్‌కుమార్, కానిస్టేబుల్స్ వలీ పాల్గొన్నారు.

పెద్దాపురం మండలం ఆనూరులో గురువారం విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు నిర్వహించిన దాడుల్లో ఒక ఇంటిలో 45 బ్యాగులలో అక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి సింగన సత్యనారాయణపై 6ఎ కేసు నమోదు చేశారు.

విద్యుదాఘాతంతో కూలీ మృతి

ప్రజాశక్తి-రాజానగరం

స్థానిక నూకాలమ్మ గుడి ఎదురుగా ఉల్లిపాయల హోల్‌సేల్ దుకాణంలో విద్యుదాఘతంతో జట్టు కూలీ అద్దాల వెంకటరమణ (34) మరణించాడు. ఉల్లిపాయల కొట్టుపైన రేకుల షెడ్ ఎక్కినప్పుడు విద్యుదాఘాతంతో అక్కడిక్కడే మృతి చెందాడు. దీనిపై ఎఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాండవ నదిలో పడి వ్యక్తి మరణం

ప్రజాశక్తి-కోటనందూరు

ప్రమాదవశాత్తు కాలుజారి తాండవ రిజర్వాయర్ నదిలో పడి వ్యక్తి మృతి చెందినట్లు కోటనందూరు ఎస్ఐ పి.స్వామినాయుడు తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోటనందూరు గ్రామానికి చెందిన మాస బుల్లచయ్య (46) బుధవారం తాండవ రిజర్వాయర్ నది ఒడ్డుకు బహిర్భూమికి వెళ్లారు. అనంతరం కనిపించకపోవడంతో బంధువులు కుటుంబ సభ్యులు స్నేహితుల వద్ద వెతికారు. గురువారం తాండవ రిజర్వాయర్‌లో మృతదేహం ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారంతో మృతదేహాన్ని వెలికి తీశారు.



పక్కకు ఒరిగిపోయిన పాఠశాల బస్సు

స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి- యు. కొత్తపల్లి

కాకినాడకు చెందిన సన్ రైస్ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సుకు పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 20 మంది విద్యార్థులతో ప్రైవేట్ పాఠశాల బస్సు కొమరగిరి సమీపం వద్ద ఉన్న కల్వర్టు వద్ద అతి భారీ మలుపు ఉన్న క్రమంలో పాఠశాల బస్సు ఒక పక్కకు ఒరగడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యార్థులు సురక్షితంగా బయటపడినట్లు స్థానికులు తెలిపారు.

రాష్ట్రస్థాయి నాటికల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అల్లూరి సీతారామరాజు నాటక కళా పరిషత్ ఆధ్వర్యంలో కాకినాడ సూర్య కళామందిరంలో రాష్ట్రస్థాయి నాటిక పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి పరిషత్ అధ్యక్షుడు అచ్యుతారెడ్డి, రైస్ మిల్ అసోసియేషన్ చైర్మన్ ద్వారంపూడి భీమారెడ్డి, పరిషత్ కార్యదర్శి పంపడం దయానంద బాబు, సాహితీ స్రవంతి నగరాధ్యక్షుడు మార్ని జానకి రామచౌదరి పాల్గొని ప్రారంభించారు. పరిషత్ చేస్తున్న సేవా కార్యక్రమాలను, కళాకారులను గుర్తించి వారిని అందిస్తున్న ప్రోత్సహకాలను కార్యదర్శి పంపన దయానంద బాబు వివరించారు. అనంతరం నగరంలో ఉన్న పలువురు కవుల ఆధ్వర్యంలో రైతే రాజు అన్న అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. మార్ని జానకి రామ చోదరి, అద్దేపల్లి జ్యోతి, సావిత్రి ప్రసాద్ ఉత్తమ కవులను గుర్తించి



అవార్డులను అందజేశారు. ప్రక్షాళన నాటిక ప్రేక్షకులకు ఆలోచింపజేసింది.

రోడ్డు వెడల్పునకు సహకరించాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జగన్నాథపురం పాత వంతెన నుంచి మునసబు గారి జంక్షన్ వరకు రహదారి విస్తరణకు యజమానులందరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ రావిరాల మహేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కార్పొరేషన్ సమావేశ మందిరంలో రహదారికి అనుకున్న సుమారు 105 మంది భవన యజమానులతో సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 80 మంది యజమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2019లో మాస్టర్ ప్లాన్ రివిజన్ చేశారన్నారు. జగనాథపురం నుంచి మునసబు జంక్షన్ వరకు 80 అడుగుల రోడ్డు వెడల్పు చేయాల్సి ఉందని చెప్పారు. నిత్యం రద్దీతో అటు ప్రజలు ఇటు వాహన ఛోదకులు, అటు యానాం వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్న నేపథ్యంలో రహదారి విస్తరణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. దీంతోపాటుగా పటవల, చొల్లంగి జగనన్న కాలనీలు ఏర్పడడం వల్ల జనాభా పెరగడంతో మరింత రద్దీ పెరిగిందన్నారు. ఈ తరుణంలో రహదారి వెడల్పు చేయడం తప్పదన్నారు. భవన యజమానులకు ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి 1:4 నిష్పత్తిలో కెడిఆర్ బాండ్లు ఇచ్చామన్నారు. భవన




నిర్మాణాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం నగరపాలక సంస్థ నుంచి ఇస్తామన్నారు. పూర్తిగా నష్టపోయిన వారికి, కమర్షియల్ భవనాలు సంబంధించి మున్సిపల్ కాంప్లెక్స్‌లో ఒక షాపు కేటాయిస్తామన్నారు. భవన నిర్మాణాలు నష్టపరిహారాన్ని, ఆర్ అండ్ బి అధికారులు సర్వే చేసి ఇచ్చిన నివేదిక ప్రకారం నష్టపరిహారాన్ని చెల్లిస్తామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ నాగ నరసింహారావు, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగశాస్త్రులు, ట్రాఫిక్ సిఐ ఎ.కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులమతాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న ప్రతిఒక్కరికీ అండగా నిలుస్తున్నారని మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. రమణయ్యపేట వైద్యనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో 8 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులన గురువారం పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న ప్రతిఒక్కరికీ అండగా నిలుస్తున్న నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, కాకినాడ రూరల్ ఎంపిపి గోపిశెట్టి పద్మజాబాబ్జి, కరప ఎంపిపి శ్రీలక్ష్మీ సతీష్, వైసిపి సీనియర్ నాయకులు జంగా గగారిన్, పుల్ల కోటేశ్వరరావు, పుల్ల చంద్రరావు



చెక్కులు అందిస్తున్న ఎంఎల్ఎ కన్నబాబు

చారిటబుల్ ట్రస్ట్ అధినేత పుల్ల చందు, పాటి సూరిబాబు, గుత్తుల సూర్యప్రకాశ్, ఉప్పలంక సర్పంచ్ బొమ్మిడి సతీస్, నేమాం సర్పంచ్ రామదేవు సూర్యప్రకాశ రావు, పెనుమర్తి సర్పంచ్ పెంకే ఆనంద్, పుల్ల చక్రధర్, తర్లంపూడి నాని తదితరులు పాల్గొన్నారు.

నాగంపల్లిలో 456 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - సీతానగరం

నాగంపల్లి గ్రామంలో మండల వైద్యాధికారి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో 456 మందికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం వారికి ప్రభుత్వం నుండి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం నాగంపల్లి ప్రభుత్వ పాఠశాల్లో డెంగీ నివారణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి నివారణకు దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని మండల వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.రాజు తెలిపారు. జూలై 1 నుండి 31 వరకు డెంగ్యూవ్యాధి నివారణ మాసోత్సవాలు సంధర్భంగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు . వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగు నీటి గా కాచిన నీళ్ళను మాత్రమే త్రాగాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా సోకకుండా పరిసరాల్లో దోమలు వద్ధి చెందకుండా, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎఎన్ఎం శిరోమణి, నాగమణి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధికి హామీ

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరు చెరువును 'రుడా'లో అభివద్ధి చేయడానికి రుడా ఛైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ గుణ్ణం రాంబాబు తెలిపారు. మండలం రుడా పరిధిలోనికి రావడంతో తమ గ్రామంలోని చెరువును రుడా పరిధిలో అభివద్ధి చేయాలని గురువారం వినతి పత్రం ఆమెకు అందించారు. దీంతో ఆమె స్పందించి నిధులు మంజూరుకు పూర్తిస్థాయిలో కృషి చేసి మీ గ్రామ చెరువును అత్యంత సుందరీకరణంగా రూపుదిద్దుతామని ఆమె హామీ ఇచ్చినట్లు సర్పంచ్ విలేకరులకు తెలిపారు.

భీమన్న పురస్కారం ప్రదానం చేయాలి

ప్రజాశక్తి-మామిడికుదురు

పద్మభూషణ్ డాక్టర్ బాబు భీమన్న పేరు మీద సాహిత్య పురస్కార అవార్డు ఎపి ప్రభుత్వం గత ఏడాది ప్రకటించింది. అవార్డుకు కవి, రచయిత శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షుడు ప్రజాశక్తి పూర్వ విలేకరి అయిన కత్తిమండ ప్రతాప్‌ను ఎంపిక చేసింది. అక్టోబర్‌లో జరగాల్సిన పురస్కార సభ రద్దయి నేటికీ జరగకుండా జాప్యం పట్ల ఇవ్వట్లేదు భీమన్న సతీమణి హైమావతి గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. 2023 సెప్టెంబర్లో 223 వ జయంతి కి మరొకరిని ఎంపిక చేయాల్సి ఉందన్నారు.

పాఠశాలల్లో డ్రాపౌట్స్ నివారణకు చర్యలు

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

ప్రభుత్వ పాఠశాలల నుంచి డ్రాప్ అవుట్స్ లేకుండా మండల విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఉండ్రాజవరం మండల ప్రత్యేక అధికారి, రుడా వైస్ ఛైర్మన్ బి. బాలస్వామి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మండల అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు, అమ్మ ఒడి వంటి అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మండలంలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలనీ, సంక్షేమ ఫలాలు లబ్ధిదారులందరికీ చేరాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జీవీఎస్కే.రాజు, ఎంఇఒ-1 సక్సేనా రాజు, ఎంఇఒ-2 శారదా జోత్స్న, ఎఇ పిఆర్ భగవన్నారాయణ, హౌసింగ్ ఎఇ ఎం.విక్టర్ బాబు, ఎఒ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాల్లో టాప్ గ్రేడ్ పాయింట్లు సాధించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్.నరసింహరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్‌సి లైఫ్ సైన్స్ లో డి.లక్ష్మీ 9.8, బిఎస్‌సి కంప్యూటర్ విభాగం లో షేక్ బేగం 9.0 జిపిఎ, జంగా కీర్తి 9.0 జిపిఎలతో టాపర్ లుగా నిలిచినట్లు తెలిపారు. అలాగె బిఎస్‌సి బయోటెక్నాలజీలో డి.పావని 9.0 జిపిఎ, బిఎ విభాగంలో బి.సుశ్విత 8.9 జిఎఎ సాధించారని తెలిపారు. మొదటి సెమిస్టర్ లో 80 జిపిఎ కంటే ఎక్కువ 68 మంది విద్యార్థులు సాదించి, ఓవరాల్ గా 82.55 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. టాప్ జిపిఎ సాధించిన విద్యార్థులను కళాశాలలో జరిగిన అభినందన సభలో ప్రిన్సిపల్ కె.మనోహర్, ఎఒ కరాటం ప్రవీణ్, ఎమ్‌డి కె.శ్రావణ్ దిలీప్,యాలంగి వరప్రసాద్, బి.శ్రీనివాస్, కె.వెంకటేష్, ఎమ్.సూర్యకుమారి, శ్రీలక్ష్మీ, కె.సూరిబాబు, డా.కె.హేమావిజిత, మల్లిపూడి విజయలక్ష్మి తదితరులు అభినందించారు.

సెమిస్టర్ ఫలితాల్లో 'దీప్తి' విజయకేతనం

ప్రజాశక్తి -మామిడికుదురు

రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఈ నెల 5న విడుదల చేసిన మొదటి సెమిస్టర్ ఫలితాల్లో మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ డివివి.సత్యనారాయణ గురువారం తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు 20 మంది 9 జిపిఎ దాటి గ్రేడ్లు సాధించారన్నారు. బిఎ ఎస్‌సి(ఎంపిసిఎస్) విభాగం విద్యార్థులు డి.గౌతమి 9.8, ఆర్.శిరీష, మహ్మద్ అలియా ఫరహీన్ లు 9.7, బిజెడ్‌సి విద్యార్థులు వై.శ్వేత 9.7, వై.తేజస్విని 9.6 గ్రేడ్లు, ఎంఇసిఎస్ విద్యార్థులు నఫీస్ ఫాతిమా, ఆర్.శైలు 9.5 గ్రేడ్లు పొందారని పేర్కొన్నారు. అలాగే ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అప్లిన్సెస్‌లో నూరు శాతం, ఫిజిక్స్ లో 97.29, గణితం, కంప్యూటర్స్ విభాగంలో 92 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు వివరించారు.

జిరాక్స్ యంత్రానికి 'అమ్మ ఒడి'

ప్రజాశక్తి - పెద్దాపురం

రాయభూపాలపట్నం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని మన్యం పల్లవి తనకు అమ్మ ఒడి పథకం ద్వారా అందిన సొమ్ముతో కలర్ జిరాక్స్, ప్రింటర్ కొని గురువారం పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షరీఫ్, ఉపాధ్యాయులు సూరిబాబు, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

9న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నిడదవోలు

పట్టణంలోని రంగా సుబ్బారావు సత్యవతి కాపు కల్యాణ మండపంలో జూలై 9న ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సంఘ సేవకర్త రంగా రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు రాజమహేంద్రవరం దానవాయిపేట కందుల న్యూరో కేర్ హాస్పిటల్ నుండి డాక్టర్ కందుల కష్ణ తేజ న్యూరాలజీ కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ వారిచే పేదలకు వైద్యసేవలు అందిస్తారన్నారు. ఈ శిబిరంలో వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. వైద్య సేవలు నిడదవోలు పట్టణ పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

పాఠశాల అవసరాలు తీర్చడం అందరి బాధ్యత

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాను చదువుకున్న పాఠశాలతో పాటు ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థుల అవసరాలు తీర్చవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని మండల మానవతా శాఖ అధ్యక్షుడు సాయన సుబ్బారావు అన్నారు. సుబ్బారావు స్వగ్రామమైన పెద్దేవంలో తాను చదువుకున్న మండల పరిషత్ మెయిన్ పాఠశాలలోని విద్యార్థులకు సుమారు రూ.2వేల విలువ గల నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు స్వీట్లు తన సొంత ఖర్చుతో మండల మానవతా శాఖ తరపున గురువారం అందజేశారు. కార్యక్రమంలో సుబ్బారావు తో పాటు కార్యదర్శి తిగిరిపల్లి దోసయ్య, కోశాధికారి అప్పన హనుమంత రావు, రీజనల్ ఛైర్మన్ వి.చంద్రయ్య పూర్వపు అధ్యక్షులు అప్పన చంద్రధరగుప్త అధ్యాపకులు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట గ్రామంలో డీ-బ్లాక్ నందు వైసిపి రూరల్ కోఆర్డినేటర్, రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్మన్ చందన.నాగేశ్వర్ సమక్షంలో టిడిపి, జనసేన పార్టీల నుంచి వైసిపిలో గురువారం పలువురు చేరారు. చందన మట్లాడుతూ వైసిపి ప్రభుత్వం జగనన్న చేస్తున్న అభివద్ధి మరియు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలకు అందుతున్న ఫలాలకు ఆకర్షితులై పార్టీలోకి రావటం జరిగిందని చందన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పాలిక శ్రీను, కురుమళ్ల ఆంజనేయులు, పసలపూడి శ్రీనివాస్, చిర్రా గణేష్, పెయ్యల రాజేష్ పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న నాయకులు

కిడ్నీ పేషెంట్‌కు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కొత్తపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు సలాది సత్తిబాబు కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతుండడంతో విషయం తెలుసుకున్న జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్ గురువారం ఆర్థిక సహాయం అందించారు. నిత్యావసర వస్తువులు, 25 కేజీల బియ్యం అంబేద్కర్ యువజన సంఘం సమక్షంలో అందించారు, ఆయన వెంట ఆకుల శివ, పట్నాల కేశవ్, రాయుడు సాయి, సురేంద్ర, జ్యోతుల సీతారాం బాబు, గంట గోపి, శివ, కీర్తి, చిన్న, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



ఆర్ఎఒతో మాట్లాడుతున్న ఉద్యోగులు

ఉద్యోగుల జీతాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి - యానాం

యానాం కోపరేటివ్ ఉద్యోగులు జీతాలు చెల్లించాలని ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామికి గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కోఆపరేటివ్ యూనియన్ ప్రెసిడెంట్ పువ్వల శ్రీనివాస్ మాట్లాడుతూ తమకు 33 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. మూడు నెలలుగా ఇపిఎఫ్ కట్టడం లేదని కట్టక పోవడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధికారులు సోమవారం లోపు పరిష్కరించకుంటే మంగళవారం నుంచి కోఆపరేటివ్ ఉద్యోగులంతా కలిసి పరిపాలనాధికారి కార్యాలయం ఎదురుగా నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక దొమ్మేటి పేట రోడ్డులో గురువారం ఒక యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్ అండ్ టి కంపెనీలో పని చేస్తున్న నీలపల్లి గ్రామానికి చెందిన గంజా లోవరాజు డ్యూటీకి వెళుతున్న సమయంలో తనకు తానుగా బైక్ మీద నుండి పడిపోయాడు. తలకి బలమైన గాయం తగిలింది. గమనించిన వెంటనే స్థానికులు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ ఎంతకీ రాకపోవడంతో ఆటోలో యానాం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ట్రాఫిక్ ఎస్ఐ పువ్వల వీరభద్ర స్వామి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

బాబూ జగ్జీవన్‌రామ్‌కు గురువారం సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. స్థానిక భీమ్ నగర్, రాజీవ్ బీచ్ రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకష్ణ, సిఐ షణ్ముగం, కొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రకటనలు మానుకోవాలి

ప్రజాశక్తి - యానాం

యానాంలో నిర్వహిస్తున్న తనకు సంబంధంలేని రిక్రియేషన్ క్లబ్ గురించి ప్రచారాన్ని తనపై రుద్దాలని తద్వారా దానిని రాజకీయావసరాలకు ఉపయోగించుకోవాలని కొందరు చేస్తున్న తప్పుడు ప్రకటనలు మానుకోవాలని గురువారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ ప్రకటనలో కోరారు. తనపై పుదుచ్చేరి పార్లమెంట్ సభ్యుడు వైద్యలింగం తప్పుడు సమాచారాన్ని మీడియాకు వెల్లడించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. యానాం నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎగా గెలిచి బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత నవంబర్‌లో పుదుచ్చేరి అసెంబ్లీ ఎదుట రిక్రియేషన్ క్లబ్‌లకు వ్యతిరేకంగా నిరవధిక నిరాహార దీక్షకు దిగానని, తన నిజాయితీని ముందుగా వైద్యలింగం తెలుసుకోవాలని చెప్పారు. పుదుచ్చేరికి వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న యానాం నియోజకవర్గంలో రిక్రియేషన్ క్లబ్‌లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దష్టి సారించిన వైద్యలింగం పుదుచ్చేరిలో తన ఎంపి కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న సర్కిల్ ఎంటర్‌టైన్మెంట్ అసోషియేషన్ గురించి ఎందుకు మౌనం వహిస్తున్నారని ఎంఎల్ఎ అశోక్ ప్రశ్నించారు. యానాం నియోజకవర్గంలో ఎంపి నిధులు రూ.10 లక్షలతో రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపి రెండేళ్లు దాటినా పనులు పూర్తికాలేదని యానాంపై వైద్యలింగం నిర్లక్ష్యం దీనిని బట్టి తెలుస్తోందన్నారు. దీనికితోడు ఆధారాలు లేకుండా అవాస్తవాలు మీడియా ఎదుట మాట్లాడుతున్నారన్నారు. పుదుచ్చేరిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు అథఃపాతాళానికి నెట్టేశారన్నారు. కాంగ్రెస్ హయాంలో శాసనసభ స్పీకర్‌గా పని చేసిన వైద్యలింగం పర్యాటకమంత్రిగా ఉన్న మల్లాడి కృష్ణారావు కాసినో ఏర్పాటుకు అనుమతివ్వాలని అప్పటి గవర్నర్‌కు పంపిన ఫైల్ గూర్చి మర్చిపోయారా అని ప్రశ్నించారు. పుదుచ్చేరి రాష్ట్ర అభివద్ధి, ప్రజల సమస్యలపై ఎటువంటి శ్రద్ధ చూపకుండా వైద్యలింగం నిర్లక్ష్యం వహిస్తూ బిజెపి, ఎన్ఆర్ కాంగ్రెస్ కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడాన్ని మానుకోవాలన్నారు. ప్రజాభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న ఎన్‌డిఎ కూటమికి చెందిన ముఖ్యమంత్రి రంగసామి నేతత్వంలోని ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల దృష్టికి మరల్చాలనే ఉద్దేశంతో రాజకీయలబ్ది పొందేందుకు చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నవయస్సులోనే శాసనసభ్యుడిగా గెలిచిన తాను యానాం ప్రజల కోసం చివరి రక్తపు బొట్టువరకు పోరాడుతానని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలకు పుట్టిల్లు టిడిపి

ప్రజాశక్తి -కరప

రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ అనంతలక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం కొరిపల్లి గ్రామంలో వస్తున్నా మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి 8వ రోజు కార్యక్రమంలో మినీమ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తరువాతే పూర్ టు రిచ్, అన్నదాత, ఇంటింటికీ సురక్షిత తాగునీటి కనెక్షన్, మహాశక్తి, యువగళం, బిసిలకు రక్షణ చట్టం పథకాలకు చంద్రబాబు రూపకల్పన చేశారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలూ ముఖ్యమంత్రి జగన్ చేతిలో మోసపోయారని, వారందరికీ భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకే చంద్రబాబు ఆ ఆరు పథకాలను రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు బుంగా సింహాద్రి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపిపి గుల్లిపల్లి శ్రీనివాసరావు, నాగహరి, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, దెయ్యాల త్రిమూర్తులు, దెయ్యాల కష్ణ, దెయ్యాల గోపాలకృష్ణ, అప్పాడ వెంకటరమణ, యాసలపు కన్నబాబు, బొజ్జ భవాని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ద్వారపూడిలో కైలాసరథం ప్రారంభం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి గ్రామానికి చెందిన సుంకర వెంకటరమణ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కైలాసరథాన్ని తూర్పుగోదావరి జిల్లా వైసిపి అధ్యక్షులు రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా ప్రారంభించారు. కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల వైసిపి యువజన విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యాన నిరసన

నిడదవోలు : దళిత, గిరిజనులపై దాడులు అమానవీయమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జువ్వల రాంబాబు అన్నారు. మధ్యప్రదేశ్‌లో ఆదివాసీ యువకునిపై బిజెపి నేత మూత్ర విసర్జన చేయడాన్ని ఖండిస్తూ గురువారం నిరసన తెలిపారు. నిందితుని పౌర సమాజం నుంచి వేరు చేసి కఠినంగా శిక్షించాలని రాంబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి.సర్వేశ్వరరావు, డి.పోసి సుధాకర్, విజయ్, పి.శేఖర్, రత్న రాజు, జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరంలో నేత్రదానం

రామచంద్రపురం : కె.గంగవరం మండలంలోని అదే గ్రామానికి చెందిన వీర రాఘవులు (60) అనారోగ్యం కారణం తో మరణించారు. అనంతరం కుటుంబ సభ్యులు అంగీకారంతో మృతుని నేత్రాలను దానం చేశారు. కాకినాడకు చెందిన బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు వారు మతుని నేత్రాలను గురువారం సేకరించారు.